

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 265 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 5-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## రౌడీ రాజకీయం

**- నేరస్థులతో సమాజానికి నష్టం - రాజధానిపై జగన్‌ది రోజుకొక మాట - ఇక్కడా గోల్డ్‌ఫీల్డ్స్.. స్వర్ణ కుప్పంగా మారుస్తా - కుప్పం పర్యటనలో సీఎం చంద్రబాబు**



**కుప్పం, జులై 4 (వన్‌నేషన్):** "ప్రజల విషయంలో నేను సౌమ్యుడినే. సంఘ విద్రోహ శక్తుల విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మరో రెండేళ్లలో తన రాజకీయ జీవితానికి 50 ఏళ్లు నిండుతాయని, ఇలాంటి సమయంలో కూడా రౌడీలు, మాఫియాలతో రాజకీయాలు చేయాల్సి రావడం బాధాకరమన్నారు. నేరస్థులతో సమాజానికి తీరని నష్టం కలుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రెండో రోజు శనివారం కుప్పం పర్యటనలో భాగంగా ఆయన రూ.118 కోట్లతో నిర్మించనున్న కుప్పం ఆర్టీసీ బస్టాండు, డిపోకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. "రౌడీలు రాజకీయాల్లోకి వచ్చినందువల్లే వైఎస్ వివేకానంద హత్య జరిగింది. కోడికత్తి డ్రామా నడిచింది. వాటికి నాడు నన్ను బాధ్యుణ్ణి చేశారు. మాస్క్ అడిగిన డాక్టర్‌ను చనిపోయేలా చేశారు. డ్రైవర్‌ను కారు డిక్కీలో పెట్టి డోర్ డెలివరీ చేశారు" అని సీఎం మండిపడ్డారు. రాజధాని విషయంలో ప్రతి రోజూ కొత్త మాటలు మాట్లాడుతున్నారని వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి ఆగ్రహించారు. "కేంద్రం చట్టం చేసిన తర్వాత రాజధానిని మార్చడం సాధ్యం కాదు. వాటికన్ తరహాలో మావిగన్ కావాలని గొడ్డలి పార్టీ మాట్లాడుతోంది. గొడ్డలి పార్టీ అని మేం చెప్పడం కాదు. వాళ్లే అంగీకరిస్తున్నారు. గత ప్రభుత్వం ప్రజల భూముల్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే, మేం

4లో



## కేసీఆర్‌కు అధికారం.. గతమే

**- ఎమ్మెల్యేగా రాడట.. అధికారంతో దోచుకోవడానికి వస్తాడట - రాష్ట్రానికి రూ.8.21 లక్షల కోట్ల అప్పులు ఎలా అయ్యాయి? - మిడ్జిల్‌లో 20 ఏళ్ల రాజకీయ ప్రస్థాన కృతజ్ఞత సభలో రేవంత్ - మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**మహబూబ్‌నగర్, జులై 4 (వన్‌నేషన్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి కేసీఆర్‌పై విమర్శలతో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావడమన్నది కలేనని, ఆయనకు గతమే తప్ప.. భవిష్యత్తు లేదని అన్నారు. కేసీఆర్ భవిష్యత్తుకు తెలంగాణ ప్రజలు శాశ్వతంగా ముగింపు పలికారని వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. వారితో కలిసి దోపిడీ చేసిన అధికారుల వద్ద రూ.100 కోట్లు, రూ.200 కోట్లు, రూ.300 కోట్లు ఏసీబీకి దొరుకుతున్నాయని, ఇదంతా తెలంగాణ ప్రజల వద్ద దోచుకున్నదేనని తెలిపారు. "కేసీఆర్‌కు గజ్వేల్, ఎర్రవల్లిలో వెయ్యి ఎకరాల ఫాంహౌస్ ఎక్కడి నుంచి వచ్చింది? ఆయన తాత, ముత్తాతలు ఇచ్చారా? నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను దోచుకుంటే వచ్చింది. ఆయన కొడుక్కి జన్వాడలో వంద ఎకరాల ఫాంహౌస్, అల్లుడు హరీశ్‌రావుకు మొయినాబాద్‌లో 50 ఎకరాల ఫాంహౌస్, బిడ్డ కవితకు శంకరపల్లిలో పాతిక ఎకరాల ఫాంహౌస్ ఎక్కడి నుంచి వచ్చాయి? సడ్డకుడి కొడుకు సంతోష్ రావు లెక్కలైతే చెప్పేట్లు లేవు.




## ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం: మోదీ




**జైపూర్, జులై 4:** ఈ శతాబ్దంలోనే అతిపెద్దదైన ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా ఎదుర్కొందని ప్రధాని మోదీ చెప్పారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఇంధన కొరత, సరఫరా సమస్యలు, ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడినా భారత్ మాత్రం దౌత్యం, స్నేహంతో ఇంధన సరఫరా పెంచుకుని ప్రజలపై భారం పడకుండా చూసిందన్నారు. గతంలో 26 దేశాలకే పరిమితమైన చమురు, గ్యాస్ దిగుమతులను 40 దేశాలకు విస్తరింపచేశామన్నారు.

రాజస్థాన్‌లోని పచ్‌పద్రాలో దేశంలోనే తొలి గ్రీన్‌ఫీల్డ్ రీఫైనరీ పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పెరగడంతో ఏప్రిల్ నుంచి జూన్ మధ్య భారత చమురు కంపెనీలకు రూ.75వేల కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన గుర్తు చేశారు. అయితే వినియోగదారులపై ధరల భారం పడకుండా ప్రభుత్వం లీటరుపై రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందన్నారు. సంక్షోభ సమయంలో ఇంధన కొరత ఏర్పడుతుందని కొందరు ప్రజల్లో భయాందోళనలు సృష్టించి రాజకీయాలు చేసే ప్రయత్నం చేశారని, వారు ప్రస్తుతం నిరాశలో కూరుకుపోయారని ఆయన ఎద్దేవా చేశారు. దేశ యువత స్వదేశీ చిప్‌లతో కృత్రిమ మేధస్సు భవిష్యత్తును నిర్మిస్తుందని మోదీ చెప్పారు. గుజరాత్ సనంద్‌లో సెమీ కండక్టర్ల తయారీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

## రోశయ్య సేవలు చిరస్మరణీయం

**- పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ - ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరు రోశయ్య: మంత్రులు పొన్నం, వివేక్ - ఘనంగా రోశయ్య 93వ జయంతి - ప్రవచనకర్త గరికపాటికి సన్మానం**





**హైదరాబాద్, జులై 4 (వన్‌నేషన్):** ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేసిన కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కొనియాడారు. అసెంబ్లీలో ఆయన వాగ్ధాటి, వారి మాటల్లో స్పష్టత ఎంతో గొప్పగా ఉండేవన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్ర భారతిలో రోశయ్య 93వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. రోశయ్య పీసీసీ చీఫ్‌గా పనిచేసినప్పుడు కార్యకర్తల నుంచి నాయకుల వరకు పిలిపించుకుని దశా-దిశా నిర్దేశం చేసేవారని మహేశ్ గౌడ్ గుర్తు చేసుకున్నారు. కుటుంబాలకు, వ్యక్తులకే కాకుండా రాష్ట్రాలకూ ఆర్థిక క్రమశిక్షణ ఉంటే ఎలా సుపరిపాలన అందించవచ్చో రోశయ్య చూపించారని మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సమస్యలపై రోశయ్య వేసే ప్రశ్నలు, ప్రభుత్వాన్ని నిలదీసే తీరు గొప్పగా ఉండేదని గుర్తుచేసుకున్నారు. రోశయ్య ఆర్థిక మంత్రిగా చేసినప్పుడు ఏనాడూ ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని దాటలేదని, దాంతో నాడు సీఎంగా ఉన్న వైఎస్ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ దగ్గరకెళ్లి ఎఫ్ఆర్‌బీఎం పరిమితినే పెంచేలా ఒప్పించాల్సి పరిస్థితి వచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచందర్‌రావు చెప్పారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# అడవి జంతువుల వల్ల పంట నష్టాన్ని PMFBY పరిధిలోకి తీసుకురావాలి

## కవయిత్రి మంజుల పత్తిపాటి





**హైదరాబాద్, జులై 4 (వన్ నేషన్):** తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కవయిత్రి, మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ, రైతు కష్టం అనేది కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, ప్రకృతి వైపరీత్యాలతో పాటు కోతులు, అడవి పందుల బెడద రైతన్నకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని అన్నారు. అడవుల నరికివేత వల్ల కోతులు, అడవి పందులు తమ సహజ ఆవాసాలను కోల్పోయి ఆహారం కోసం గ్రామాలు, నగరాల వైపు వస్తున్నాయని, వాటిని రక్షించడంతో పాటు రైతుల పంటలను కూడా కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో రైతులు పొలాల్లో కూరగాయలు, సజ్జలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేసేవారని, అయితే కోతులు, అడవి పందుల దాడుల కారణంగా ప్రస్తుతం ఎక్కువ మంది రైతులు వరి, పత్తి సాగుకే పరిమితమవుతున్నారని తెలిపారు.

అడవి జంతువుల దాడుల వల్ల జరిగే పంట నష్టాన్ని స్థానిక ప్రకృతి విపత్తుగా గుర్తించి, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) కింద రైతులకు పూర్తి పంట నష్టపరిహారం సకాలంలో అందేలా ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అడవి పందులు పామాయిల్ తోటలను కూడా వదలడం లేదని, తమ బలమైన ముట్టెతో భూమిని తవ్వి వేర్లతో సహా మొక్కలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అడవి పందులు గ్రామాల్లోకి రాకుండా ఉండేందుకు అటవీ శాఖ అడవుల్లో దుంపలు, పండ్ల మొక్కలను విస్తృతంగా నాటడంతో పాటు, నీటి వసతి కోసం చెక్‌డ్యామ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. అలా చేస్తే అడవి జంతువులు అడవుల్లోనే ఉండి, రైతులు వరికి ప్రత్యామ్నాయంగా వివిధ పంటలను సాగు చేసే పరిస్థితి ఏర్పడుతుందని మంజుల పత్తిపాటి పేర్కొన్నారు.

# కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్‌లో 'పెట్‌ఫోక్' వినూత్న గ్రూమింగ్ పోడ్ ప్రారంభం







**హైదరాబాద్, జులై 4 (వన్ నేషన్):** దేశంలో వేగంగా విస్తరిస్తున్న పెట్ కేర్ బ్రాండ్ పెట్‌ఫోక్ కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్స్‌లో అత్యాధునిక పెట్‌ఫోక్ గ్రూమింగ్ పోడ్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TGFDC) వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ సునీతా భగవత్ (ఐఎఫ్ఎస్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈకో టూరిజం) లక్ష్మణ్ రంజీత్ నాయక్ (ఐఎఫ్ఎస్) ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. పెట్‌ఫోక్ గ్రూమింగ్ పోడ్‌లో పెంపుడు జంతువులకు గ్రూమింగ్, రోజువారీ సంరక్షణ ఉత్పత్తులు, వెల్‌నెస్ సేవలు, పోషకాహార ఉత్పత్తులు తదితర సమగ్ర సేవలు అందుబాటులో ఉంటాయి. దేశవ్యాప్తంగా 2027 మధ్య నాటికి 100 పెట్‌ఫోక్ కేంద్రాలను ప్రారంభించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది.

# నేడు జరిగే ఉచిత డెంటల్ క్యాంపును విజయవంతం చేయండి



**మనసురాబాద్/వన్ నేషన్ :** మనసురాబాద్ సహారా రోడ్డులో ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా నిర్వాహకులు డాక్టర్ శృతి, డాక్టర్ రమణ నేతృత్వంలో ఏర్పాటు చేసిన డాక్టర్ రమన్ డెంటల్ ఇంప్లాంట్ అండ్ ఇన్విసలైన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ ఆదివారం నాడు మనసురాబాద్ కాస్మోపాలిటన్ కాలనీ గ్రౌండ్, కమ్యూనిటీ హాల్లో ఫ్రీ డెంటల్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ శృతి మాట్లాడుతూ ఈ క్యాంప్ లో దంతాలకు సంబంధించిన అన్ని సమస్యలకు పరీక్షలు నిర్వహిస్తామని, ఎక్రే కూడా తీస్తామని అన్నారు. సమయం వచ్చేసి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని అన్నారు. తాము ఇక్కడ గత పది సంవత్సరాల నుండి దంత వైద్య సేవలు చేస్తున్నామని తెలిపారు. కాగా భారతదేశంలోని దంత వైద్య రంగంలో ప్రతిష్టాత్మకమైన ఇన్విసలైన్ వారి 'డైమండ్ ఇన్విసలైన్ ప్రొవైడర్' అవార్డును 2026 సంవత్సరానికి అందుకున్నామని పేర్కొన్నారు. అట్లాగే గత సంవత్సరం నంది అవార్డు కూడా తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. చాలా అనుభవంతో ఎంతో నైపుణ్యంతో తాము చికిత్స చేస్తామని అన్నారు. కావున ఈ చక్కటి అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 7799900545, 7993600545 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# దిల్‌సుఖ్‌నగర్ జోస్ అలుక్కాస్‌లో 'సిగ్నేచర్' డైమండ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**-వజ్రాభరణాలపై 25% భారీ డిస్కౌంట్.. ప్రతి క్యారెట్‌కు 500 మి.గ్రా. గోల్డ్ కాయిన్ ఫ్రీ- పాత బంగారం ఇచ్చి సరికొత్త డైమండ్స్ సొంతం చేసుకునే అవకాశం.. -ఇంటర్నేషనల్ ల్యాబ్ సర్టిఫికేషన్, బై-బ్యాక్ గ్యారెంటీ - ఆకట్టుకున్న మోడల్స్ ర్యాంప్ వాక్ - ఈ అద్భుతమైన ఆఫర్లను కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలి - తెలంగాణ రీజనల్ హెడ్ లెనో బాబు, స్టోర్ మేనేజర్ జితోష్**



**దిల్ సుఖ్ నగర్, జులై 4 (వన్‌నేషన్):** ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ జోస్ అలుక్కాస్ కస్టమర్ల కోసం సరికొత్త ఆఫర్లతో ముందుకొచ్చింది. దిల్ సుఖ్ నగర్ లోని చైతన్యపురి మెయిన్ రోడ్‌లో ఉన్న జోస్ అలుక్కాస్ షోరూమ్‌లో శనివారం (జూలై 4) నుండి జూలై 26 వరకు ప్రత్యేక డైమండ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో సరికొత్త, అద్భుతమైన డైమండ్ కలెక్షన్లను కస్టమర్ల కోసం ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోడల్స్ సరికొత్త ఆభరణాలు ధరించి ర్యాంప్ వాక్ చేశారు. వారు ధరించిన ఆకర్షణీయమైన వజ్రాభరణాలు, వారి ర్యాంప్ వాక్ చూపరులను, కస్టమర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ప్రత్యేక డైమండ్ ఎగ్జిబిషన్ సందర్భంగా వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్లను అందుబాటులోకి తెచ్చినట్లు జోస్ అలుక్కాస్ తెలంగాణ రీజనల్ హెడ్ లెనో బాబు మరియు స్టోర్ మేనేజర్ జితోష్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. "కస్టమర్లు డైమండ్ ఆభరణాల కొనుగోలుపై ఏకంగా 25 శాతం భారీ డిస్కౌంట్ పొందవచ్చు. అలాగే ప్రతి క్యారెట్ డైమండ్ కొనుగోలుపై 500 మిల్లీగ్రాముల బంగారు నాణేన్ని ఉచితంగా అందిస్తున్నాము" అని స్పష్టం చేశారు. కస్టమర్లు తమ పాత బంగారాన్ని ఇచ్చి ఇంటర్నేషనల్ ల్యాబ్ సర్టిఫైడ్ డైమండ్స్‌ను సులభంగా ఎక్స్చేంజ్ చేసుకునే అద్భుత అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని వారు వివరించారు. అంతర్జాతీయ ల్యాబ్‌లచే ధృవీకరించబడిన నాణ్యమైన వజ్రాలు, అతి తక్కువ మేకింగ్ ఛార్జీలు, మరియు బై-బ్యాక్ గ్యారెంటీ వంటి సదుపాయాలు కస్టమర్లకు అదనపు భరోసాని ఇస్తాయని స్టోర్ మేనేజర్ జితోష్ పేర్కొన్నారు. అత్యాధునిక, సమకాలీన డిజైన్లలో నిత్యార కలెక్షన్స్ రూపొందించబడ్డాయని, మరిన్ని వివరాలకు కస్టమర్లు 93919 90066 నంబర్‌ను సంప్రదించవచ్చని నిర్వాహకులు సూచించారు. వివాహాలు, ఇతర శుభకార్యాల కోసం ఆభరణాలు కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ డైమండ్ ఎగ్జిబిషన్ ఒక చక్కటి అవకాశం అని, ఈ ఆఫర్లను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## బీఆర్ఎస్ మేడ్చల్ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి...



**మేడ్చల్ /జూలై 4 / వన్ నేషన్ :** మేడ్చల్ నియోజకవర్గం పరిధి లోని ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియను ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా పారదర్శకంగా నిర్వహించాలని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి అధికారుల ను కోరారు. శనివారం బోడు ప్పల్ సర్కిల్ పరిధిలో జరుగు తున్న ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ కార్యక్రమా న్ని ఆయన క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్ మరియు చెంగిచర్ల డివిజన్ల లోని పలు పోలింగ్ బూత్‌ల ను రాగిడి లక్ష్మారెడ్డి సందర్శిం చారు. మాజీ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చి రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డిలతో కలిసి ఆయన ఓటరు నమోదు ప్రక్రియను సమీక్షించారు. ప్రతి బూత్‌లో ఫారాల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణ, బీఎల్ఓల పనితీరు, ప్రజల నుండి వస్తున్న స్పందనను ఆయన అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో భాగంగా ఓటర్లు ఎదుర్కొంటు న్న పలు సమస్యలను రాగిడి లక్ష్మారెడ్డి గుర్తించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు బూత్‌లలో ఉండటం, చిరునామా మార్పులు, మొబై ల్ నంబర్ల అనుసంధానం వంటి విషయాల్లో ఓటర్లు ఇబ్బందులు పడుతున్నట్లు గమనించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, నిరక్షరా స్యులకు ఫారాలు నింపడంలో అవసరమైన సహాయం అంద డం లేదని ఆయన గుర్తించా రు. ఈ సమస్యల పరిష్కారా నికి వెంటనే ప్రత్యేక సహాయక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అదనపు సిబ్బందిని అందు బాటులో ఉంచాలని బోడుప్ప ల్ డిప్యూటీ కమిషనర్ శైలజకు సూచించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిష నర్, ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, పలువురు డివిజన్ అధ్యక్షు లు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంద్రపాలనగరం జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల అడ్మిషన్లలో టాప్



**యాదాద్రి భువనగిరి జిల్లా, జూలై,04 (వన్ నేషన్):** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో 60వ అడ్మిషన్ వచ్చిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్,ఉపాధ్యాయ బృందం విద్యార్థికి, తల్లిదండ్రులకి స్వాగతం పలికి మా పాఠశాలపై నమ్మకంతో చేర్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయమని విద్యార్థులను చదువుతో పాటు క్రమ శిక్షణలో మంచిగా తీర్చిదిద్దుతామని వారికి హామీ ఇచ్చారు 2024-2025 విద్యా సంవత్సరంలో మొత్తం పాఠశాల విద్యార్థుల సంఖ్య111 ఉండగా 2025-2026 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 124 విద్యార్థులు ఉండగా ఈ విద్యా సంవత్సరం 2026-2027లో 162 మంది విద్యార్థులతో మండలంలో మంచి ఎన్విరాన్మెంట్ తో నడుస్తున్న ఏకైక పాఠశాల అన్నారు.

## యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్లో, అందుబాటులో "గుండె రిథమ్" లోపాలను
# సరిచేసే అత్యాధునిక "పల్స్ ఫీల్డ్ అబ్లేషన్" సాంకేతికత

**"ఏట్రియల్ ఫైబ్రిలేషన్"తో పాటు ఇతర గుండె రిథమ్ లోపాలతో బాధపడుతున్న 31, 84 ఏళ్ల ఇద్దరు పేషెంట్లకు అత్యాధునిక "పల్స్ ఫీల్డ్ అబ్లేషన్ (PFA)" చికిత్సతో కొత్త జీవితాన్ని అందించిన యశోద హాస్పిటల్స్ వైద్యులు**



హైదరాబాద్, జులై 4 (వన్‌నేషన్): గుండె రిథమ్ వ్యాధుల చికిత్సలో మరో కీలక మైలురాయిని అధిగమిస్తూ, యశోద హాస్పిటల్స్- సికింద్రాబాద్ లో అత్యాధునిక "పల్స్ ఫీల్డ్ అబ్లేషన్" (PFA) సాంకేతికతను విజయవంతంగా ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా ప్రాచుర్యం పొందుతున్న మెడ్‌ట్రానిక్ అభివృద్ధి చేసిన పల్స్ సెలెక్ట్ "పల్స్ ఫీల్డ్ అబ్లేషన్" సిస్టం సహాయంతో క్లిష్టమైన గుండె రిథమ్ (గుండె కర్ణికల అసమాన స్పందన) లోపాలతో బాధపడుతున్న 31, 84 ఏళ్ల ఇద్దరు పేషెంట్లకు ఈ అత్యాధునిక విధానాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

పల్స్ ఫీల్డ్ అబ్లేషన్ అనేది ముఖ్యంగా ఎట్రియల్ ఫైబ్రిలేషన్ (Atrial Fibrillation - AF) గుండె కర్ణికల అసమాన స్పందన వంటి గుండె రిథమ్ లోపాల చికిత్సలో ఉపయోగించే అత్యాధునిక సాంకేతిక విధానం. ఇది నియంత్రిత విద్యుత్ పల్స్ (Pulsed Electric Fields) ద్వారా గుండెలో అసాధారణ విద్యుత్ సంకేతాలను సృష్టించే కణజాలాన్ని మాత్రమే ఖచ్చితంగా లక్ష్యంగా చేసుకొని చికిత్స అందిస్తుంది. సాధారణ థర్మల్ అబ్లేషన్ విధానాలతో పోలిస్తే, ఈ సాంకేతికత ద్వారా అన్నవాహిక (Esophagus), ఫ్రెనిక్ నర్వ్ (Phrenic Nerve) వంటి సమీప అవయవాలకు హాని కలిగే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. ఫలితంగా చికిత్స మరింత సురక్షితంగా ఉండటంతో పాటు, రోగులు త్వరగా కోలుకుని సాధారణ జీవితానికి చేరుకునే అవకాశం ఉంటుంది.

ఈ అత్యాధునిక సాంకేతికతతో యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్‌లో రెండు క్లిష్టమైన గుండె రిథమ్ లోపాల కేసులకు విజయవంతంగా చికిత్స అందించడం జరిగింది. పదేపదే గుండె దడ (Palpitations), ఆయాసం వంటి లక్షణాలతో బాధపడుతున్న 31 ఏళ్ల యువ రోగిని పరీక్షించగా, అతనికి ఎడమ ఎట్రియల్ టాకీకార్డియాతో కూడిన పారాక్సిస్మల్ ఎట్రియల్ ఫైబ్రిలేషన్ (Paroxysmal Atrial Fibrillation) ఉన్నట్లు నిర్ధారణ అయింది. అనంతరం అత్యాధునిక Pulse Field Ablation (PFA) విధానాన్ని విజయవంతంగా నిర్వహించగా, చికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకొని, ప్రస్తుతం ఎలాంటి లక్షణాలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారు.

అలాగే, తీవ్రమైన ఆయాసం కారణంగా ఇటీవల ఆసుపత్రిలో చేరిన 84 ఏళ్ల వృద్ధ రోగిని పరీక్షించగా, ఆయనకు నిరంతర ఎట్రియల్ ఫైబ్రిలేషన్ (Persistent Atrial Fibrillation) ఉన్నట్లు గుర్తించారు. ఆయనకు కూడా Pulse Field Ablation విజయవంతంగా నిర్వహించడం జరిగింది. చికిత్స అనంతరం గుండె రిథమ్ సాధారణ స్థితికి చేరుకోవడంతో పాటు ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడి, గుండె స్పందన సాధారణ స్థితికి చేరడంతో స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు.

ఈ విజయవంతమైన ప్రక్రియను డాక్టర్. ఎం. ఎస్. చంద్రమౌళి, సీనియర్ కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ & హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్ట్ , యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్ ఎలక్ట్రోఫిజియాలజీ బృందంతో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్, సీనియర్ కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ & హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్ట్ డాక్టర్. ఎం. ఎస్. చంద్రమౌళి మాట్లాడుతూ, "పల్స్ ఫీల్డ్ అబ్లేషన్ గుండె రిథమ్ వ్యాధుల చికిత్సలో ఒక విప్లవాత్మక ముందడుగు అన్నారు. మెడ్‌ట్రానిక్ అభివృద్ధి చేసిన పల్స్ సెలెక్ట్ "పల్స్ ఫీల్డ్ అబ్లేషన్" సిస్టం ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో, మరింత సురక్షితంగా ఎట్రియల్ ఫైబ్రిలేషన్కు చికిత్స అందించగలుగుతున్నాము. ప్రపంచ స్థాయి వైద్య సాంకేతికతను మన దేశ రోగులకు అందుబాటులోకి తీసుకురావడం యశోద హాస్పిటల్స్ లక్ష్యం అన్నారు. ఈ నూతన సాంకేతికత ద్వారా మరింత మెరుగైన ఫలితాలు, అధిక భద్రత మరియు వేగంగా కోలుకునే అవకాశాన్ని రోగులకు అందించవచ్చు అని డాక్టర్. ఎం. ఎస్. చంద్రమౌళి తెలిపారు.

యశోద హాస్పిటల్స్ కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజీ విభాగంలో ఎట్రియల్ ఫైబ్రిలేషన్, ఇతర గుండె రిథమ్ లోపాలకు సంబంధించిన కాంప్లెక్స్ అబ్లేషన్ విధానాలు, పేస్మేకర్ల అమరిక, ICD\T, CRT పరికరాలు, లీడ్లెస్ పేస్మేకర్లు, కండక్షన్ సిస్టమ్ పేసింగ్, అలాగే హార్ట్ ఫెయిల్యూర్కు సంబంధించిన అత్యాధునిక చికిత్సలు నిపుణుల పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలు

**- ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలకు అనుమతి లేదు - కర్నూల్ డీఎస్పీ రాఘవేంద్ర..**



కర్నూలు:జులై 5 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు నగరంలో,గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజా ప్రశాంతత దృష్ట్యా భారతీయ పోలీస్ చట్టం 1861లోని సెక్షన్ 30 పోలీసు యాక్ట్ ఉత్తర్వులు అమల్లో ఉన్నాయని కర్నూల్ డీఎస్పీ రాఘవేంద్ర శనివారం తెలిపారు.కర్నూలు సబ్ డివిజన్ పరిధిలో తరచుగా జరుగుతున్న ధర్నాలు,ఆందోళనలు,రాస్తారోకోలు తదితర కార్యక్రమాల వల్ల శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు కర్నూల్ డీఎస్పీ రాఘవేంద్ర ఉత్తర్వులు జారీ చేశారు.ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా ప్రజా సమావేశాలు, ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు,ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.అనుమతుల కోసం ఆర్గనైజర్లు, నిర్వాహకులు ముందుగానే సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ ఉత్తర్వులు జులై 31 వరకు కర్నూలు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అమల్లో ఉంటాయని తెలిపారు.

# ఉద్యమము లో పాల్గొన్న వారందరూ ఉద్యమకారులే

హైదరాబాద్ ప్రతినిధి, జులై 4 (వన్‌నేషన్): మెతుకు ఉప్పలయ్య ఉద్యమ కారుడు, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మొకిరాల ఉద్రాసీన్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ సాధనఉద్యమము లో పాల్గొన్నందుకు ఉపాధి/ఉద్యోగం కోల్పోయినవారు సమైక్యాంధ్ర లో తెలంగాణ పేరుమీద ఏర్పాటు చేసిన వివిధ అసోసియేషన్ వ్యవస్థాపకులకు ఎలాంటి కేసులు లేని






వారిని తెలంగాణ సాధన ఉద్యమకారులుగా గుర్తింపు కార్డులు కాల యాపన లేకుండా. ఇవ్వాలని తెలంగాణ సెజ్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెతుకు ఉప్పలయ్య , ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మొకిరాల ఉద్రాసీన్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. వివిధ రంగాల సంఘాల తో ఉద్యమం మొదలు



అయినందున. సమైక్యాంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ పేరుతో వివిధ అసోసియేషన్లు రిజిస్టర్ అయి ఎలాంటి కేసులు లేని వివిధ సంఘాల వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులను ఉద్యమకారులుగా గుర్తింపు ఇచ్చి ప్రత్యేక కేటగిరి వర్తింపచేస్తూ5వ కేటగిరి లో(రిజిస్ట్రేషన్ పత్రాల ఆధారం గుర్తింపు) చేర్చాలని, తెలంగాణ సాధన ఉద్యమ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఉన్న ఉపాధి/ ఉద్యోగం కోల్పోయి ఎలాంటి కేసులు లేని వారిని కూడా ఉద్యమకారులు గా ప్రత్యేక కేటగిరి వర్తింపజేయాలని వారుకోరారు. (అధికారుల లేఖలు ఆధారముగా), .తెలంగాణ సాధన ఉద్యమం లో పాల్గొన్నందుకు ఎలాంటి లేదా ఏ విధముగా నైనా నష్టపోయిన (ఎలాంటి కేసులు లేని వారిని) కూడా వారిని ఉద్యమ కారులుగా గుర్తింపు ఇవ్వాలని, ఫోటో ల ద్వారా గుర్తింపు, వీడియో ల ద్వారా గుర్తింపు,. లేఖలు ద్వారా గుర్తింపు, (వ్రాతపూర్వకం ధృవీకరణ) ఉద్యమ కారుల గుర్తింపు విధానం లో నియమ నిబంధనలను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కేసులు లేకుండా కవులు,కళాకారులు,ప్రైవేట్ ఉద్యోగులు, వివిధ వర్గాలకు చెందిన వాళ్ళు ఉద్యమకారులు గుర్తించబడాలని వారు ఆకాంక్షించారు.

# యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుని స్వాగత కార్యక్రమంలో వల్లపు సుభాన్ యాదవ్



బాలాపూర్, జులై 4 (వన్‌నేషన్): జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ హైదరాబాదులోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి విచ్చేసిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగత కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ స్వాగత కార్యక్రమంలో గడ్డం జనార్దన్, మరాఠీ నరసరావు, తోట అమరేందర్ రెడ్డి, మేకం రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



ఎమ్మిగనూరు మండలం కెఎండి యూసుఫ్ జులై 4 (వన్‌నేషన్):ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామంలో కురువ అబ్బిలి పరమేష్ భార్య జయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం ఈ కుటుంబం పేద కుటుంబం కావడంతో సమాచారం అందుకున్న ఎమ్మిగనూరు శ్రీ మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్, ఆపిల్ ల్యాబ్ నిర్వాహకులు డాక్టర్ మల్లికార్జున, భీరప్ప, నరసింహులు మట్టి ఖర్చుల కోసం రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

# కోటిగంటి జావిద్ భాష పుట్టినరోజు శుభాకాంక్షలు



తాడపత్రి, జులై 4 (వన్‌నేషన్): అనంతపురం జిల్లా తాడపత్రి నియోజకవర్గం తాడపత్రి పట్టణంలో నివాసం ఉంటున్న కోటి గంటి నబి రసూల్ తనయుడు కోటిగంటి జావిద్ భాష 19 సంవత్సరాలు పుట్టినరోజు 03/07/2026 శుక్రవారం రోజు అల్లా రసూల్ ఆశీస్సులతో నిండు నూరేళ్ల సుఖశాంతులతో మరెన్నో పుట్టినరోజు శుభాకాంక్షలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ నూర్ భాషాముస్లిం(దూదేకుల) సేవాసంఘం గౌరవఅధ్యక్షులు, సమచార హక్కు జిల్లాపూర్వఉపాధ్యక్షులు కోటే గంటి నబి రసూల్ తనయుడు కోటే గంటి జావిద్ భాషా పుట్టినరోజు శు భాకాంక్షలు తెలుపుతున్న నూర్ భాషా ముస్లిం దూదేకుల సేవా సంఘం ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ ఉపాధ్యక్షులు కార్యక వర్గ సమాచార హక్కు కమిటీ సభ్యులు గవర్నమెంట్ అధికారులు బంధుమిత్రులు అందరూ పుట్టినరోజుశు భాకాంక్షలు తెలుపుతున్నారు.

# చైతన్యపురిలో ఎస్ఐఆర్- 2026 గణన ఫారాల పంపిణీ



**చైతన్యపురి; జులై, 4 (వన్ నేషన్) :** ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్ లో భాగంగా ఈరోజు చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి బి ఎల్ వో అజయ్ తో కలిసి ద్వారకాపురంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి వారికి ఓటర్ ఫార్మ్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ జాబితాలో పేరు నమోదు సవరణలు మార్పులు చేసుకోవాల్సిన వారు తమకు కేటాయించిన బూతుల వద్ద బిఎల్ఓ లను సంప్రదించి గణన పారాలు తీసుకొని ఎస్ ఐ ఆర్– 2026 లో తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటర్ ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తులసి కృష్ణ గౌడ్, జలంధర్,నవీన్, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండాలి


**- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో క్షేత్రస్థాయిలో దీ=హా పార్టీ దీూహాలు ఒక సైనికుడిలా పని చేయాలి -మహేశ్వరం మీూహా సబితా ఇంద్రారెడ్డి పిలుపు**



**హైదరాబాద్, జులై 4 (వన్‌నేషన్):** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు నూతన ఓటర్లుగా నమోదు అయ్యేలా బూత్ స్థాయిలో BRS పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పని చేయాలని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నూతన ఓటర్ల నమోదు జరిగేలా పార్టీ దీూహాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు (BLO)తో సమన్వయం చేసుకుంటూ, పార్టీ BLAలు, పార్టీ ఏజెంట్లు, గ్రామ అధ్యక్షులు నిరంతరం ఓటర్లకు అందుబాటులో ఉండాలని అన్నారు. పార్టీ దీూహాల పనితీరును ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి అవసరమైన సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి నూతన ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కొనసాగుతున్నందున, SIR ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అలాగే మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తొలగించే విషయంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని అధికారుల దృష్టికి, అలాగే పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో పార్టీ కార్యకర్తలు సహకరించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# బషీర్బాగ్ లోని భారతీయ విద్యా భవన్స్ లో ఘనంగా సిద్ధేంద్ర యోగిస్ యక్షగాన భామ కలాపం





**హైదరాబాద్, జులై 4 (వన్‌నేషన్):** కే.బి.హెచ్.బి లోని భారతి కూచిపూడి అకాడమీ మల్కాజ్గిరి లోని కూచిపూడి నృత్య భారతీయ నిలయం సౌజన్యంతో ఆది గురు సిద్ధేంద్ర యోగిస్ యక్షగాన భామ కలాపం అనే కార్యక్రమం శనివారం నాడు బషీర్బాగ్ లోని భారతీయ విద్యా భవన్స్ రాజాజీ సభా గృహ ఆడిటోరియంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇందులో ప్రొఫెషనల్ ట్రైనర్స్ యక్షగాన కంఠీరవ గురువు డాక్టర్ పసుమర్తి శేషు బాబు (యక్షగాన సూత్రధారులు), గురురత్న డాక్టర్ చింతా శివ ఆది నారాయణ, మాధవి–(సత్యభామ సఖి) నేతృత్వంలో జి. శ్రీహరిత (సత్యభామ) ఎ. పి. షోడసి (శ్రీ కృష్ణ) వేషధారణలో అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అతిరథ మహారథులు పాల్గొన్నారు. అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు నిర్వాకులు.



# మున్సిపల్ కార్మికుల పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలి- సిఐటియు



**ఎమ్మిగనూరు : జులై 4 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం జీవో నెంబర్ 26 ప్రకారం పారిశుద్ధ్య కార్మికుల చదువుకున్న పిల్లలకు 2025 సంవత్సరంలో ఇవ్వకుండా పాలకులు అధికారులు కార్మిక పిల్లలను మోసం చేశారని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు జే నాగరాజు కే ఇస్మాయిల్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశభక్తులని సన్మానించడం తప్ప వీరికి రావలసిన సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు .కాంట్రాక్టు కార్మికులుగా ఏళ్ల తరబడి పనిచేస్తున్న అధికారం చేపట్టే పాలకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం, కోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ చేయాలని ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ కార్మికులను ప్రతిసారి మోసం చేస్తున్నారని తెలిపారు. నేటికీ కనీస వేతనము ,గ్రాడ్యుటీ , పెన్షన్ సౌకర్యం ,మెడికల్ సెలవులు లేకుండా పనిచేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. రేషన్ కార్డ్స్ ,ఇంటి స్థలాలు ఇవ్వడం లేదని అందువల్ల కార్మికులు చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వము అధికారులు పారిశుద్ధ్య కార్మికుల వీధి శ్రమను గుర్తించి వీరికి రావలసిన సంక్షేమ పథకాలు 2025 తల్లికి వందనం ,2026 ఈ సంవత్సరం కూడా తల్లికి వందనం వీరికి మంజూరు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు బి కేసన్న ,నరసింహులు ,కాజా ,రాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# వీధికుక్కల దాడి ఘటనపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డా.బివి.జయనాగేశ్వరరెడ్డి

**- ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం..**



**ఎమ్మిగనూరు, జులై 05 బాలరాజు (వన్ నేషన్):** గోనెగండ్ల పట్టణంలో ఒక చిన్నారిపై వీధికుక్క దాడి చేసి గాయపరిచిన ఘటనపై ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా.బివి.జయనాగేశ్వర రెడ్డి తక్షణమే స్పందించారు.ఘటన వివరాలు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.పట్టణంలోని నివాస ప్రాంతాలు,ప్రధాన వీధులు, బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తున్న ప్రమాదకరమైన వీధికుక్కలను గుర్తించి,వాటిని పట్టుకుని తరలించేలా వెంటనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజల ప్రాణాలు, ముఖ్యంగా చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వీధికుక్కల నియంత్రణ కోసం అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కుక్క కాటుకు గురైన చిన్నారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని స్థానిక వైద్య అధికారులను ఆదేశించారు.చికిత్సలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అవసరమైన మందులు,వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచడంతో పాటు బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ప్రజల భద్రతే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని,ఇలాంటి ఘటనలపై వెంటనే స్పందిస్తూ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డా.బివి.జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు.

# రౌడీ రాజకీయం

(1వ పేజీ తరువాయి)

వివాదాస్పద భూముల సమస్యలను పరిష్కరిస్తున్నాం. శెట్టిపల్లె, వట్టిచెరుకూరు భూముల సమస్యలకు పరిష్కారం చూపాం. టీటీడీ నిధులు రూ. 34 కోట్లతో కుప్పంలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తాం. తిరుమలలో గత పాలకమండలి కల్తీ నెయ్యి వినియోగించి భక్తుల మనోభావాలను దెబ్బ తీసింది. కూటమి ప్రభుత్వం దాన్ని అరికట్టింది” అని చంద్రబాబు వివరించారు. పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా ఉద్యాన పంటల్ని ప్రోత్సహించి రాయలసీమను అభివృద్ధి చేస్తామని, దీనికి వచ్చే నెలలో మదనపల్లెలో శంకుస్థాపన చేస్తామన్నారు. సీమలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని, అభివృద్ధే అజెండాగా మారిందని తెలిపారు. “కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ ప్రారంభించాం. ఇప్పుడు దేశంలో బంగారం సరఫరా చేసే వాటిల్లో కేజీఎఫ్ తర్వాత జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ పేరే వినిపిస్తోంది. కుప్పంలో కూడా బంగారు గనులు ఉన్నాయని చెప్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని అందుబాటులో తెచ్చి స్వర్ణ కుప్పానికి నాంది పలుకుతాం. మైక్రో ఇరిగేషన్‌లో కుప్పం దేశానికే ఆదర్శంగా నిలిచింది. రాష్ట్రానికి అది శ్రీరామరక్షగా మారింది” అని సీఎం వివరించారు. తన పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు తొలుత నలగంపల్లెలోని నెట్ జీరో విధానాన్ని అమలు చేస్తున్న ఇళ్లను సందర్శించారు. సోలార్ రూఫ్‌టాప్, ఇండక్షన్ కుక్‌ట్ల?పలు, వర్షపునీటి సంరక్షణ, కిచెన్ కంపోస్టింగ్, టెర్రస్ గార్డెనింగ్ వంటి విధానాలను పరిశీలించారు. నెట్‌జీరో విధానాన్ని విజయవంతంగా అమలుచేస్తున్న నలగంపల్లె గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని అధికారులకు సూచించారు. అనంతరం కుప్పం ఏరియా ఆస్పత్రిలో సీటీ స్కాన్, డయాలసిస్ సెంటర్లను ఆయన ప్రారంభిచారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**